प्रेस प्रकाशनी PRESS RELEASE

भारतीय रिज़र्व बैंक
RESERVE BANK OF INDIA

वेबसाइट : www.rbi.org.in/hindi
Website : www.rbi.org.in
ई-मेल/email : helpdoc@rbi.org.in

संचार विभाग, केंद्रीय कार्यालय, शहीद भगत सिंह मार्ग, फोर्ट, मुंबई-400001
Department of Communication, Central Office, Shahid Bhagat Singh Marg, Fort, Mumbai-400001 फोन/Phone: 022- 22660502

आज़ादी का अमृत महोत्सव

**తేది :** 18/09/2023

# ది లాల్ బౌగ్ సహకార బ్యాంకు,వడోదర,గుజరాత్ పై భారతీయ రిజర్వు బ్యాంకు ఆర్థిక జరిమానా (పెనాల్టీ) విధింపు

పట్టణ సహకార బ్యాంకులు, ఇతర బ్యాంకులలో పెట్టే డిపాజిట్లపై భారతీయ రిజర్వు బ్యాంకు విడుదల చేసిన మార్గ దర్శకాలను ఉల్లంఘించినందుకు, "పట్టణ సహకార బ్యాంకులు- డిపాజిట్లపై వడ్డీ రేట్లు" పై 2016 సంవంత్సరపు మార్గ దర్శకాలను పాటించ నందులకు గాను ది లాల్ బౌగ్ సహకార బ్యాంకు,వడోదర,గుజరాత్ పై భారతీయ రిజర్వు బ్యాంకు తమ ఉత్తర్వు తేది 22-08-2023 ద్వారా **రు**.5.00 లక్షలు (అక్షరాల అయిదు లక్షల రూపాయలు మాత్రమే) పెనాల్టీ విధించినది. బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టము 1949 లోని సెక్షన్ 47 ఎ(1) (సి) మరియు సెక్షన్ 46(4)( ఐ) మరియు సెక్షన్ 56 ల ద్వారా తమకు సంక్రమించిన అధికారాలకు లోబడి రిజర్వు బ్యాంకు ఈ జరిమానా ను విధించడమైనది.

చట్ట బద్ధముగా పాటించవలసిన ఆదేశాలను పాటించకపోవడము అనే లోపము వలన ఈ చర్య తీసుకోవడము జరిగింది కాని, సదరు బ్యాంకు తమ ఖాతాదారులతో చేసుకున్న ఒప్పందాలు లేదా లావాదీవీల ప్రామాణికతకు సంబంధించినది కాదు.

## నేపధ్యము

ఈ బ్యాంకు యొక్క 31-03-2022 తేది నాటి ఆర్థిక పరిస్థితి ప్రామాణికముగా రిజర్వు బ్యాంకు వారు చట్ట బద్ధ తనిఖీ నిర్వహించారు .ఆ తనిఖీ నివేదికను,ముప్పు(రిస్క్) అంచనాల నివేదిక మరియు తత్సంబంధిత పత్రములను పరిశీలించిన మీదట,

(i) ఈ బ్యాంకు ఇతర బ్యాంకులలో నెరపవలసిన అత్యధిక స్థూల బహిర్గత పరిమితి ని ఉల్లంఘించిందని (ii) ఈ బ్యాంకుకు, ఇతర బ్యాంకుల కు మధ్య ఉండవలసిన విచక్షణా యుతంగా నిర్ణయించబడిన కౌంటర్ పార్టీ అత్యధిక ఆర్థిక పరిమితులను ఉల్లంఘించినదని(iii) కాల పరిమితి ముగిసిన రికరింగ్ డిపాజిట్లలో/ కాలపరిమితి డిపాజిట్లలో, వాస్తవంగా డిపాజిట్ చెల్లింపు తేది వరకు అనువర్తించే వడ్డీ రేటు ప్రకారం వడ్డీ చెల్లించలేదని గమనించడము జరిగినది. తదనుగుణంగా, పైన పొందుపరచిన

అవకతవకలు జరిగినందులకు గాను, భారతీయ రిజర్వు బ్యాంకు ఆదేశాలు పాటించనందులకుగాను ఈ బ్యాంకుపై ఎందుకు జరిమానా విధించరాదో వివరణ ఇవ్వ వలసినదిగా బ్యాంకు కు నోటీసు ఇవ్వడమైనది.

ఈ బ్యాంకు సమర్పించిన వివరణ పరిశీలించిన మీదట, వ్యక్తిగత మౌఖిక విచారణ లో వాదన విన్నమీదట, రిజర్వు బ్యాంకు వారు సూచించిన చట్టబద్ధమైన ఆదేశాల ఉల్లంఘన జరిగిందని నిర్ధారించుకుని ఈ బ్యాంకు పై ఆర్థిక పరమైన జరిమానాను విధించడమైనది.

**యోగేష్ దయాళ్**
చీఫ్ జనరల్ మేనేజరు

**పత్రిక ప్రకటన విడుదల 2023-24/943**